సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 26 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 14



## ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రూరల్ పోలీసులు భేష్

తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తొమ్మిదవ స్థానం

అవార్డు అందుకున్న మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ దీపిక



2 లో



## బల్దియా సిగలో మరో మణిహారం



నైబర్హుడ్ ఛాలెంజ్ పోటీలో బల్దియా కు ఎక్సలెన్స్ సర్టిఫికేట్

బెంగళూరు, ఇండోర్, జబల్ పూర్, కొచ్చి లతో పాటు జిడబ్ల్యూఎంసీ కు దక్కిన స్థానం

ఎక్సలెన్స్ సర్టిఫికేట్ దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్

2 లో

## వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

మంత్రి ధనసరి సీతక్క

విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి, కలెక్టర్

గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహాల సందర్శన

హాస్టల్ల నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన సీతక్క



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్): వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క సూచించారు. బుధవారం ములుగు మిగతా 2లో..



మహిళలు మహిళాశక్తి పథకంతో ఆర్థిక

## స్వావలంబన సాధించాలి

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి మహిళాశక్తి పథకం దోహదపడుతుంది

మహిళాశక్తి పథకంతో మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్లు నెలకొల్పి ఆర్థిక పురోగతి సాధించాలి

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య వెల్లడి

2 లో

## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు విడుదల చేసిన కుడా

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పరిపాలన అనుమతుల పత్రాన్ని సెక్రటేరియట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి

2 లో



## కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎండ గట్టాలె

ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు రాష్ట్రం మీద స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు

మళ్లీ నాలుగేళ్లలో కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సి ఉంది

రేవంత్ రెడ్డికి రక్షణ కవచం లాగా బిజేపి

స్టేషన్ ఘన్‌పూర్‌కు బరాబర్ ఉప ఎన్నిక వస్తుంది: కేటీఆర్



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 25: కాంగ్రెస్ పార్టీ అవినీతిని, కాంగ్రెస్ పార్టి ఇచ్చిన 420 హామీలు అమలు అయ్యే వరకు ఎండగట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హనమకొండ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్ని అటు పోట్లు ఎదురైనా సరే పెద్ద పెద్ద నేతలతో కొట్లాడి, పోట్లాడి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. 24 ఏళ్ల ప్రస్థానంలో 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా, 10 ఏళ్ల మిగతా 8లో..



## మహిళలు మహిళాశక్తి పథకంతో

# ఆర్థిక స్వావలంబన సాధించాలి

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్); జిల్లాలోని మహిళలు ఆర్థికపరంగా ఎదగడానికై మహిళా శక్తి పథకాన్ని ఉపయోగించుకొని మైక్రో ఎంటర్ప్రైజెస్ యూనిట్లు నెలకొల్పాలని జిల్లా ఎంపీ కడియం కావ్య కోరారు. చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోకలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి మహిళఒక వ్యాపార వేత్త గా ఎదగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో తోటి మహిళకు ఆదర్శంగా నిలవాలని ఎంపీ పిలుపునిచ్చారు.మహిళలను సంఘటిత పరచి ఆర్థిక పురోగతి సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని మహిళ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి మైక్రో ఎంట్ర ప్రైజెస్ ద్వారా విభిన్న యూనిట్లను అందిస్తున్నదని అన్ని రంగాలలో మహిళలు రాణించి ప్రగతి పథంలో దూసుకు పోవాలన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులనే చేపట్టి మహిళలు ఆదాయం గడించాలన్నారు.ఇప్పటి వరకు మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తూ సాధికారత సాధిస్తున్నారన్నారు .మహిళా సభ్యులందరు రుణాలు పొందేలా అధికారులు, మహిళా సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు.రుణాల రికవరీ పెరిగిందని, భవిష్యత్ లో రికవరీ అనే పదం ఉండరాదన్నారు.2లక్షలు రుణాలు పొందే మహిళలు 5లక్షల రుణాలు పొందేందుకు, అలాగే 5లక్షల రుణా లు పొందేవారు 10లక్షలు పొందే విధంగా ముందుకు రావాలన్నారు. జిల్లా లోని మహిళా సంఘాలు,పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల యూనిఫామ్ కుట్టించే పనులు చేపట్టి విజయవంతంగా పూర్తిచేసారన్నారు.అనంతరం డి.ఆర్.డి.ఓ.అధికారులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్, డి.ఆర్.డి.ఓ.వసంత, జడ్పి సి.ఈ.ఓ. సరిత, జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర సేవలు అందించడంలో

# రూరల్ పోలీసులు భేష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలకు సత్వర సేవలు అందించడంలో మహబూబాబాద్ రూరల్ పోలీసులు భేష్ అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి అన్నారు.ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిష్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ తొమ్మిదవ స్థానం స్థానం పొందింది.బుధవారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమీదుగా రూరల్ ఎస్.ఐ దీపిక అవార్డు అందుకున్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన

# పౌష్టికాహారాన్ని అందించాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కేంద్రం లోని గడిగడ్డ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. భోజనం ఎలా వుంది, అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని వార్డను అడిగారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ విద్యార్థినిలతో కలసి అల్పాహారం చేశారు. అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చుని మంత్రి, కలెక్టర్ భోజనం చేయడంతో ఆ విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అల్పాహారం నాణ్యతను పరిశీలించెందుకు విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. ఉప్మా బాగుందని, రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. హాస్టల్లో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును (డైనింగ్ హాల్) నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి ప్రక్కనున్న షెడ్యూల్ కులముల



బాలికల వసతి గృహం ను సందర్శించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేదని నిర్వాహకులు మంత్రి కి తెలుపగా, ఖాళీ స్థలంలో దసరా సెలవుల్లో షెడ్ (డైనింగ్ హాల్) ను నిర్మించాలని మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ దేశిరాం, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బానోత్ లక్ష్మణ్, డివిహెచ్ఓ కొమురయ్య, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, డిపిఓ దేవ్ రాజ్, ఎంపిడిఓ రామకృష్ణ, తహసిల్దార్ విజయ భాస్కర్, ఐటిడిఓ ఎస్ఓ రాజ్ కుమార్, ఎంపిఓ రహీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా సిగలో మరో మణిహారం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: బల్దియా సిగలో మరో మణిహారం చేరింది. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్ యుఏ )ఆధ్వర్యం లో బుధవారం ఢిల్లీ లో స్మార్ట్ సిటీ నగరాలకు సంబందించి నిర్వహించిన సమావేశంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ (ఎన్ ఎన్ సి)పోటీల్లో ఇతర నగరాలతో పోటీపడి ఉత్తమ ప్రదర్శన కనబర్చిన తొలి(టాప్)-5 నగరాలకు కేంద్ర మంత్రిత్వ శాఖ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ అందజేసినట్లుబల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఎన్ఎన్సి పోటీల్లో బెంగళూరు, ఇండోర్, జబల్పూర్, కొచ్చి నగరాలతో వరంగల్ మహా నగరం టాప్ -5 లో చోటు దక్కడం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేసి సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ రావడానికి కృషి చేసిన జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ మన నగరానికి రావడం మనందరికీ గర్వకారణం అని దేశ వ్యాప్తం గా కేంద్ర ప్రభుత్వం గతం లో 100 స్మార్ట్ సిటీ నగరాలను ఎంపిక చేయడం జరిగిందని తిరిగి అందులో నుండి ఫేజ్ -1 లో భాగం గా నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ పేరు తో నిధులు అందజేసి నిర్ణీత సమయం లో పార్కు లను ఏర్పాటు చేయడానికి పోటీలు నిర్వహించిన నేపద్యం లో నగర వ్యాప్తం గా ఎంహెచ్ నగర్ లో చిట్టి పార్క్ 56 గంటల రికార్డ్ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనితో పాటు క్రిస్టియన్ కాలనీలో నైనర్హుడ్ పార్క్, కరిమాబాద్ లో గుండు బావి, శ్రీనగర్ కాలనీలో సేన్సోరి పార్క్ ఎల్ పి స్కూల్ లో సైన్స్ పార్క్, అంబెడ్కర్ కూడలి వద్ద బుద్ధ ప్లాజా లను నిర్దేశిత సమయంలో ఏర్పాటు చేసి డాక్యుమెంటేషన్ ను ఎంపిక కమిటీ కి పంపించడం జరిగిందని వాటిని పరిశీలించిన కమిటీ దేశవ్యాప్తంగా 5 నగరాల్లో బల్దియా కు ఎక్సలెన్స్ సర్టిఫికేట్(అవార్డు) ఎంపిక చేసిందని తెలిపారు. ఫేజ్ -2 లో భాగం గా నగరం లో మరి కొన్ని పార్కులను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేసే అవకాశం ఉన్నట్లు మేయర్ తెలిపారు.

ఈ సందర్భం గా బుధవారం ఢిల్లీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ మిషన్ డైరెక్టర్ రాహుల్ కపూర్ చేతుల మీదుగా ఎక్సలెన్స్ సర్టిఫికేట్(అవార్డు) స్వీకరించినట్లు ఎస్ ఈ తెలిపారు. కార్యక్రమం లో ఏఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి

## 1.53 కోట్లు విడుదల చేసిన కుడా

హనుమకొండ సూర్య ప్రతినిధి , సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు కుడా విడుదల చేసింది. జంక్షన్ అభివృద్ధి పరిపాలన అనుమతుల పత్రాన్ని బుధవారం సెక్రటేరియట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అందజేశారు. ఎల్కతుర్తి జంక్షన్ వయ వరంగల్, సిద్దిపేట రహదారి కరీంనగర్ ను అనుసంధానం చేయడంలో ప్రధాన మైనదని, రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దృష్టికి తీసుకువచ్చారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఎల్కతుర్తి జంక్షన్ ను నాలుగు లైన్ రహదారిగా మార్చడం కోసం పనులు ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్న ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్, బ్యూటి ఫికేషన్ కోసం హన్మకొండ జిల్లా కలెక్టర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ సదరు రహదారి ని సెప్టెంబర్ 12 న సందర్శించి, ఎగ్జిక్యూటివ్స్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ని పూర్తి నివేదిక అందించాలని ఆదేశించారు. సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సమర్పించిన 1.53 కోట్లు ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి కోసం విడుదల చేశారు. పరిపాలన అనుమతుల పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కు కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి అందజేశారు.

## పౌర సేవలో ఆత్మకూరు పోలీస్‌కు బెస్ట్ అవార్డు

### రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లు ప్రతిభ కనబరచాలి

### రాష్ట్ర డిజిపి జితేందర్



ఆత్మకూరు సెప్టెంబర్ 25, (సూర్య న్యూస్): పౌర సేవలో ఉత్తమమైన సేవలు అందించినం దుకు గాను ఆత్మకూరు పోలీసులు రాష్ట్ర పోలీస్ డిజిపి జితేందర్ చేతుల మీదుగా బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డును అందు కున్నారు. రాష్ట్ర వ్యాప్తం గా పోలీసు అందిస్తున్న సేవలతో పాటు విధి నిర్వహణలో చూపిస్తున్న ప్రతిభ ఆధారంగా ప్రతినెల రాష్ట్రంలో ఎంపిక ఎంపిక చేసిన పోలీస్ స్టేషన్ కు ఉత్తమ సేవలు అందజేయడం.జరుగుతుంది. గత జూలై ఆగస్టు మాసాలకు సంబంధించి ఉత్తమ పౌర సేవలు అందించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేస్తూ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్, చిల్పూర్ ఎస్. ఐ రాజేందర్ లకు జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆత్మకూరు పోలీసులను అభినందించారు.

# దేశంలో బీజేపీకి అత్యధిక సభ్యత్వాలు

## పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే - డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

గీసుగొండ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీగా బీజేపీ ముందు వరుసలో ఉందని పరకాల బీజేపీ ఇంచార్జి డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ రావ్ అన్నారు.మండలంలోని ఊకల్ హవేలీ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ప్రతీ బూత్ నుంచి 200మంది సభ్యత్వం తీసుకునే విధంగా చూడాలన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతిఒక్కరూ బాధ్యతగా సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాన్ విక్రమ్,జిల్లా కార్యదర్శి కూతురు రాజు, నియోజక వర్గ కన్వీనర్ ముల్క



ప్రసాద్, పగడాల రాజు కుమార్,కత్తి బిక్షపతి,కొంగర రవి,బిట్ల రాజు, బాలరాజు,కందికొండ ప్రదీప్, కోల శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద సూచికలు ఏర్పాటు
## సూర్య కథనానికి స్పందన




మొగుళ్ళ పల్లి సెప్టెంబరు 25 మేజర్ న్యూస్( సూర్య ): మండల కేంద్రంలోని పెద్దవాగు బ్రిడ్జి వద్ద ఈనెల 20న ,ఆదమరిస్తే అనంత లోకాలకు, అనే శీర్షికన సూర్య దినపత్రికలో కథనం వెలువడింది. దీనికి స్పందించిన అధికారులు మొగుళ్ల పల్లి పెద్ద వాగు బ్రిడ్జి వద్ద రెడ్ రిబ్బన్స్ ఏర్పాటుచేసి , ప్రమాద సూచిక జారీ చేశారు. సూర్య న్యూస్ కు స్పందించి ఈ సూచిక ఏర్పాటు చేసిన మొగుళ్ల పల్లి ఎంపీడీవో హుస్సేన్ కు , గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ తోపాటు సిబ్బందికి, ప్రయాణి కులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించాలని అధికారుల పక్షాన సూర్య న్యూస్ తో మాట్లాడి పరిష్కరించాలని పేర్కొన్నారు.

## ఇనుగుర్తి మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన జంగ రూపారాణి



ఇనుగుర్తి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జంగా రూపా రాణి బుధవారం నూతన మండల విద్యాశాఖ అధికారిగా అదనపు పదవి బాధ్యతలను స్వీకరించారు.అనంతరం ఆమె మాట్లాడు తూ బైఫరికేషన్ సమావేశం ముగిసిన తర్వాత తమ పరిధిలోకి రావలసిన గ్రామాల వివరాలు ఖరారు కావాల్సి ఉందని అన్నారు.

## ఎఫ్.ఎ.సి ఎంఈఓలుగా నియమించడం కోర్టును దిక్కరించడమే
### జి.టి.ఎ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్



వరంగల్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): పాఠశాల విద్యాసంచాలకులు అన్ని మండలాలలో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎఫ్. ఎ.సి ఎంఈఓ లుగా ఉత్తర్వులు ఇవ్వడం కోర్టు దిక్కరణ క్రిందికి వస్తుందని, గవర్నమెంట్ టీచర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బొజు వీరాచారి ,గౌరవాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి తెలిపారు. గతంలో కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని పోస్టులకు పదోన్నతులను ప్రభుత్వ ఉపాధ్యాయులకే ఇస్తామంటూ రాతపూర్వకంగా హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. దానికి వ్యతిరేకంగా ఇప్పుడు సంచాలకులు ఇచ్చిన ఉత్తర్వులు కోర్టును ధిక్కరించడమే అవుతుందని, తక్షణమే ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ పోస్టులను పదోన్నతుల ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఇచ్చి కోర్టు తీర్పును గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ దుర్గం రవి, మండల బాధ్యులు పాల్గొని ఉత్తర్వులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.



## శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఎస్ఐలు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో 9 నెలల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది సబ్ ఇన్స్పెక్టర్ అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వివిధ జిల్లాలకు కేటాయించారు.ఈ నేపథ్యంలో మహబూ బాబాద్ జిల్లా కు కేటాయించిన సబ్- ఇన్స్పెక్టర్లు (సివిల్) బుధవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికీ శుభాకాంక్షలు తెలిపారు.భాధ్యతలు సక్రమంగా నిర్వహించి పోలీస్ అంటే ప్రజల పట్ల గౌరవం పెంచేలా విధులు నిర్వర్తించాలని పోలీసులు శకకు మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు.

## అండర్ పాసులు నిర్మించాలని
## రైల్వే అధికారులను కోరిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ నియోజకవర్గంలో మహబూబాద్ నుండి కేసముద్రం వెళ్ళు రైల్వే లైన్ మధ్యలో ఉన్నటువంటి గ్రామాలు అన్నారం, సార్వపురం గ్రామాల వద్ద రైల్వే అండర్ పాస్ లు లేకపోవడంతో రైతులు ప్రజలు పశువులు ట్రాక్ దాటాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. కొన్ని సందర్భాల్లో ట్రాక్ దాటుతుండగా ప్రమాదాలు కూడా తరచూ సంభవిస్తూనే ఉన్నాయి కావున రైల్వే అధికారులు చొరవ తీసుకొని అండర్ పాసులు నిర్మించాలని బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం భారతిశ్ కుమార్ జైన్ నీ మర్యాద పూర్వకంగా కలిసి అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులు, కష్టాలను . మహబూబాబాద్ ఎమ్మెల్యే డా, మురళి నాయక్, జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించించిన రైల్వే డి ఆర్ ఎం అధికారి భారతీష్ కుమార్ జైన్ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తామని అన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన వైద్య శిబిరం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక 18వ వార్డులోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నందు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన వైద్య శిబిరంను ప్రారంభించి కార్మికులకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ ఎడ్ల






వేణుమాధవ్, కౌన్సిలర్లు పోతురాజు రాజు, తాళ్లపల్లి జగన్, బోనగిరి గంగాధర్, డౌలాగర్ శంకర్, షేక్ ఖలీల్, కర్పూరపు గోపి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ రమ్య, ఎం.ఎల్.హెచ్.పి నితిన్, సూపర్వైజర్ పుష్పలీల, జిల్లా మెడికల్ సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఇంచార్జ రాజేష్ , హెల్త్ అసిస్టెంట్ లత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంతంతో ఎనలేని అనుబంధం ఉంది

**ఐటీడీఏ పీవోగా ఇన్చార్జి సబ్ కలెక్టర్‌గా**

**ములుగు ప్రాంతంలో పనిచేశాను**

**ఆ సమయంలో కోటగుళ్ళకు రావడం కుదరలేదు**

**ఎన్నో ఏళ్ల తర్వాత అవకాశం దొరికింది**

**తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గిరిధర్ గోపాల్**

**కోట గుళ్ళ లో కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు**



గణపురం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:ఈ ప్రాంతంతో తనకు ఎనలేని అనుబంధం ఉందని ములుగు ప్రాంతంలో ఐటీడీఏ పీఓ గా, ఇన్చార్జి సబ్ కలెక్టర్ గా పనిచేశానని తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గిరిధర్ గోపాల్ అన్నారు. బుధవారం ఆయన వారి సతీమణి జానకి , కుమారుడు, కోడలు



ఫణి రాజా కశ్యప్, శ్రావణి ల తో కలిసి కోటగుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎంతో కాలం పని చేశానని ఐటీడీఏ పీవోగా ఇన్చార్జి సబ్ కలెక్టర్ గా ఎంతో అనుబంధం ఉందన్నారు. మేడారం రెండు జాతరాలకు ఐటిడిఏ



పిఓగా బాధ్యతలు నిర్వర్తించానన్నారు. ఆ సమయంలో కోట గుళ్ళ కు రాలేకపోయానని చాలాకాలం తర్వాత కోటగుళ్లను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కోటగుళ్ళు శిల్ప సంపద రామప్పను పోలిన విధంగా ఉందని కాకతీయులు ఈ ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని అన్నారు. మరోసారి కుటుంబ సమేతంగా కోటగుళ్లను సందర్శిస్తానని గోపాల్ అన్నారు. కోటగుళ్ల చరిత్రను సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ వారికి వివరించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించగా అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట పంచాయితీ కార్యదర్శి విజేందర్,రెవెన్యూ ఆర్ఐ లు దేవేందర్, రహమత్ పాషా. జూనియర్ అసిస్టెంట్ అశోక్, రికార్డ్స అసిస్టెంట్ లు తిరుపతి, మల్లేష్ సిబ్బంది ఉన్నారు.

---

# మంత్రి సీతక్క ను కలిసిన ఎల్ హెచ్ పిఎస్ నాయకులు



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో గిరిజన గురుకులాల సమస్యలు పరిష్కరించాలిని ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ లు బుధవారం మంత్రి సీతక్క ను ములుగు క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు సమస్యల పై చర్చించారు సానుకూలంగా స్పందించి మంత్రి సీతక్క మాట్లాడుతూ తప్పకుండా హామీలను నెరవేరుస్తానని, ఆర్బిట ఆఫీస్ మహబూబాబాద్ జిల్లా లోనే కొనసాగుతుందని మరో సారి స్పష్టం చేస్తూ, గిరిజన అభివృద్ధికి నా శాయశక్తులా సహకరిస్తానని అన్నారు. అతి త్వరలోనే గురుకులాల్లో దుప్పట్లు పంపిణీ చేస్తామని, అదే విధంగా మేస్ అండ్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచుతామని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్ లు వున్నారు.



# పేదల ఇండ్లను కూల్చోద్దు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్**

**మున్సిపల్ కమిషనర్ రవీందర్ కి వినతి పత్రం**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదల ఇండ్లను కూల్చోద్దు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బుధవారం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు, ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో అతి నిరుపేదలు రెక్కాడితే కడుపు నిండే ప్రజలు గుండ్లకుంట కాలనీ ఆకుల లక్ష్మయ్య నగర్ గోపాలపురంలో 35 సంవత్సరాల నుండి చిన్న చిన్న ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారు. గత ప్రభుత్వాలలో వారికి అన్ని ఆధారాలు ఉన్నయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. 58 జీవో ప్రకారం పట్టాలు ఇచ్చారు. కరెంటు మీటర్లు వచ్చాయి. ఇంటి నంబర్లు. ఇంటి పన్నులు ఉన్నాయి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఓటు హక్కు కార్డులు ఉన్నాయి. ఇన్ని ఆధారాలు ఉన్న స్వయాన ముఖ్యమంత్రి పేదల ఇండ్లను కూల్చమని హామీ ఇచ్చిన ఇక్కడి అధికారులు స్పెషల్ ఇంట్రెస్ట్ తో లోతట్టు ప్రాంతమని చెరువు శిఖమని మున్సిపల్ అధికా



రులు నోటీసులు ఇవ్వడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని విమర్శించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే ఎంపీ చొరవ తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బాధితుల పక్కన సిపిఎం పార్టీ నిలబడి మున్సిపాలిటీని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుంట ఉపేందర్, చీపిరి యాకయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ, మచ్చ వెంకన్న, గుడ్ల బిక్షపతి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం తల్లిదండ్రుల చేయూత

**విద్యాభివృద్ధికి ఆటో డ్రైవర్ల సహకారం**

కేసముద్రం,సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు వారి తల్లిదండ్రులైన ఆటో డ్రైవర్లు చేయూతను అందించారు.విద్యార్థులకు మౌళిక సదుపాయాలు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతుండడంతో తల్లిదండ్రులు చొరవ చూపారు. ఈ మేరకు మోడల్ స్కూల్లో బాత్ రూంలను మరమ్మతులు చేయించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులైన ఆటో డ్రైవర్లు రూ.5వేలను బుధవారం ప్రిన్సిపాల్ నవీన్ కు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావడం, అందులోనూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వారు ఉండడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో ప్రిన్సిపాల్ తో సహ ఉపాధ్యాయ బృందం అంతా బదిలీపై కొత్తవారు వచ్చారని తెలిపారు. కొత్త అధ్యాపక బృందం వచ్చాక పాఠశాల నిర్వహణ గతంలో మాదిరిగా కాకుండా చాలా మెరుగ్గా ఉందని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి తమ వంతు సహకారంగా ఈ సహాయాన్ని అందించినట్లు వారు



తెలిపారు. ఇదే తరహాలో ప్రతి ఒక్కరూ పాఠశాలకు ఎంతో కొంత సహకారాన్ని అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన అశోక్, బేతు అశోక్, ఎండి .గుంషావలి, కత్తి సుభాష్, వేణువంక వెంకటేశ్వర్లు, పింగిలి కిషోర్, బండారి నాగరాజు, బాలు, నరేటి నరేష్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 28.09 .2024 తేదీన జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## 2 కిలోల ఎండు గంజాయి పట్టివేత



కమలాపూర్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : హనుమ కొండ జిల్లా కమలా పూర్ మండలం లోని ఉప్పల్ గ్రా మంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బస్టాండ్ వద్ద ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా కనిపించడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా 2 కిలోల ఎండు గంజాయి లభించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. మంతోజు స్వరూప (నర్సంపేట), ఎండి షమీం (ఉప్పల్) ఇద్దరు మహిళలు గతంలో కూడా గంజాయి సప్లై చేస్తూ పోలీసులకు పట్టుబడి జైలుకి వెళ్లిన చరిత్ర కూడా ఉందన్నారు. వీరు తక్కువ ధరకు కొనుగోలు చేసి గంజాయి వినియోగదారులకు ఎక్కువ మొత్తానికి అమ్ముతూ అధిక లాభాలు పొందుతున్నారని విచారణలో వెల్లడైంది అని సీఐ హరికృష్ణ తెలిపారు. వారి దగ్గర లభించిన గంజాయితోపాటు 17900 డబ్బులను, 3 ఫోన్లను సీజ్ చేసి వారిని అరెస్టు చేసే రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.

## తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్‌ను కలిసిన యార అజయ్ రెడ్డి




మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను భూపాలపల్లి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండలంలోని ఇసిపేట గ్రామానికి చెందిన యార అజయ్ రెడ్డి హైదరాబాదులోని గాంధీ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ తిరుగు లేదన్నారు. మేనిఫెస్టోలు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రానున్న కాలంలో యువ నాయకత్వంతో ప్రజల దగ్గరికి వెళ్లి, సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపెడతామని పేర్కొన్నారు.

## గంజాయి మత్తు పదార్థాల నియంత్రణకు

# కఠిన చర్యలు చేపట్టాలి

### గంజాయి సాగు పై ప్రత్యేక దృష్టి సారించాలి

### విద్యార్థుల ప్రవర్తనను గమనించాలి

### జిల్లాకలెక్టర్ డా. సత్య శారద



వరంగల్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణకు కఠినమైన చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదపేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లోఅదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిసిపి రవీందర్ లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దులోని ఫారెస్ట్ భూముల్లో ఎక్కడైనా గంజాయి సాగు పై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు మరియు ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు.కాలేజీ మారుమూల ప్రాంతాలలో ఉన్న డిగ్రీ కాలేజెస్, ఇంటర్మీడియట్ కాలేజి విద్యార్థులు ప్రవర్తన తీరులో అనుమానాస్పదంగా ఉన్నట్లు గాని, అనుమానాస్పద ఏరియాలలో వ్యక్తుల సంచరిస్తునట్లు గమనించనట్లు అయితే టోల్ ఫ్రీ నంబర్ 8712661111 కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని అన్నారు. విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు డ్రగ్ కి అలవాటు పడితే కలిగే నష్టాలను వివరించాలని, విద్యార్థులు సన్మార్గంలో నడిపించేలా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు .కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో, రైల్వే స్టేషన్,బస్టాండ్ లలో పటిష్ట నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మట్టవాడ సి ఐ గోపి, జిల్లా వైధ్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సూపరిండెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలుఅందించాలి

### -ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య): హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్పటల్ లోని మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వరల్డ్, క్యాన్సర్ బ్లాక్, డిఈఐసి, డిస్టిక్ ఎర్లీఇంటర్ వెన్షన్ సెంటర్, శిశు సంజీవని ప్రత్యేక నవజాతి, శిశు చికిత్స వార్డ్, ఐసీయూ లలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతూ అందుతున్న సేవల గురించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.వర్షాకాలం సీజన్లో, సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున జిల్లా ఆసుపత్రికి ప్రజలు అధికంగా రావచ్చని అందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.వైద్య పరీక్షలు వెంటనే నిర్వహించి, మందుల పంపిణీ చేయాలని, హాస్పిటల్ కి వచ్చే వారికి మర్యాదపూర్వకంగా వైద్య సేవలు అందించాలన్నారు.మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, ఇన్, అవుట్, పేషెంట్ రిజిస్టర్లు తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.



## వయో వృద్ధులను ప్రేమగా ఆదరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ,సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్; వయో వృద్ధులను ప్రేమగా ఆదరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భం గా జిల్లా కలెక్టరేట్లో వయో వృద్ధుల దినోత్సవ గోడ ప్రతులను ఆవిష్కరించారువయో వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కుటుంబ సభ్యులపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రపంచ వయో వృద్ధు ల వారోత్సవాలను శనివారం నుంచి వారం రోజుల పాటు జిల్లాలో నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం వయో వృద్ధులకు ఆటల పోటీలను ఉంటాయన్నారు. 26న సాంస్కృతిక కార్యక్రమాలు, 27న జిల్లా అధికారులకు సీనియర్ సిటీజన్ యాక్ట్ 2007పైన అవగాహన, 28న జిల్లాలోని సర్పంచ్లకు వయో వృద్ధుల చట్టంపై అవగాహన, 29న 'అవ్వ తాతమ్మల రోజు', ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు, 30న అంగన్ వాడి కేంద్రాలలో , పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిస్తామన్నారు. కార్యక్రమ విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ , డిఎం అండ్ హెచ్ఓ వెంకటరమణ , సీడీపీఓ విద్య , వయో వృద్ధుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధి నిరోధక టీకాల నాణ్యతను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య): ఇందిరా నగర్ కాలనీ యు పి హెచ్ సి మహబూబాబాద్ నందునిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పరిశీలించి ఈ సందర్భంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాక్సిన్ కూల్ ప్రదేశంలో ఉంచి టీకాలను వేయాలని ఎండ వేడి పడకుండా చూడాలని వాటి యొక్క నాణ్యతను కోల్పోకుండా చూడాలని తెలపడం జరిగినది అలాగే వ్యాక్సిన్ యొక్క ఎక్స్పైరీ మరియు నాణ్యతను పరిశీలించి తగు జాగ్రత్తలను సూచనలు ఇవ్వడం జరిగినది పిల్లలకు మరియు గర్భిణీలకు సకాలంలో టీకాలు వేయాలని కోరినారు అలాగే కంకర బోర్డ్ స్కూల్ నందు వంట గదిని పరిశీలించి కూర కాయలు మరియు బియ్యం అన్ని రకాల వస్తువులను పరిశీలించి వంట వారికి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది పాడైన కూరగాయలను తీసివేయాలని బియ్యంలో పురుగులను లేకుండా చూసి వండాలి కోరడం జరిగింది అలాగే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెల్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీందర్ ఏ ఎన్ ఎం భవిత లలిత ఆశ సరిత అంగన్వాడి టీచర్ మాధవి ఆయా అలాగే ప్రిన్సిపల్ కొట్టియా నాయక్ నాగముని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ 108 వ జయంతి



గోవిందరావుపేట, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పస్రా గ్రామంలో బుధవారం బిజేపి మూల సిద్ధాంత కర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి ని మండల కన్వీనర్ మార్క సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ భారతీయ జన సంఘ్ పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన ముఖ్యులలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఒకరని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన గొప్ప సంస్కర్త పండిట్ దీన్ దయాల్. అంత్యోదయ (చిట్ట చివరన జీవించే ప్రతి పేదవారికి ఫలాలు అందాలని) అనే పదాన్ని ప్రతి నాయకులు, కార్యకర్తలు విధిగా పాటించాలని సూచించిన దీన్ దయాల్ సూచననే నేటి భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు అటల్ బిహారీ వాజ్ పాయి, అద్వానీతో సహా నేటి ప్రధాని నరేంద్ర మోడీతో సహా ప్రతి బిజేపి నాయకులు అంత్యోదయమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిలమంతుల రవింద్రాచారీ, ములుగు అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్, సభ్యత్వ ప్రముఖ్ మండల లవణ్, ఏనుగు రవిందర్ రెడ్డి, జినుకల క్రిష్ణాకర్, రుద్రారపు సురేష్, కొత్త సుధాకర్ రెడ్డి, జీడి ప్రశాంత్, యార్లగడ్డ సావిత్రమ్మ, కర్ర సాంబశివ రెడ్డి, సాంసోత్ రాజన్న నాయక్, మేరుగు సత్యనారాయణ, కుమ్మరికుంట్ల సదానందం, వంగాల సోమిరెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరరావు, శిబు సోరెన్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 25 వెంటనే ఉపసంహరించుకోవాలి

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సైదులుపాష

### నిరసన కార్యక్రమం చేపట్టిన టిపిటిఎఫ్ మండల శాఖ



నెల్లికుదురు సెప్టెంబర్25మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ బడులు మూసివేసే లాజీవో నెంబర్ 25 దోహదపడుతుందని,ప్రభుత్వం వెంటనే జిల్లా ఉపసంహ రించుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సైదులుపాషడిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోనిప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పా టు చేసిన కాంప్లెక్స్ సమావేశంలోటి పి టి ఎఫ్ మండల శాఖ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూఐదు తరగతులలో 60 మంది విద్యార్థులకుబోధించే 18 సబ్జెక్టులకు ఇద్దరు టీచర్లుఎలా సరిపో తారని ప్రశ్నించారు.కాలం చెల్లిన రేషనలైజేషన్ జీవో 25లోని నిబంధనలను సవరిం చాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తక్కువగా ఉన్నచోటటీచర్లుఎక్కువగా ,టీచర్లు తక్కువగా ఉన్నచోట విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని దీని సర్దుబాటుచేయాలనే పేరుతోవిద్యాశాఖ జిల్లా కలెక్టర్లకుఇచ్చిన ఆదేశాలు అసంబద్ధంగా ఉన్నాయని ఉన్న విద్యార్థులు వెళ్లిపో యేలాచేసి ప్రభు త్వ బాడులు మూతపడేలాజీవో 25 దోహదపడుతుందని అన్నారు. ఇటీవల జరిగిన బదిలీలలో 40మంది పిల్లలు దాటితేముగ్గురు టీచర్లను ఇచ్చి,ఇప్పుడు తీయడం ఎందుకు అర్థం కావడం లేదని అన్నారు.8 ఏళ్ల క్రితంరూపొందించిన కాలంచెల్లిన నిబంధనలనే ఇప్పటికీ అమలు చేయాలని చూడడంసరికాదని,ఈ నిబంధనలు ఇలాగే అమలు చేస్తేఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులపై మోయలేని భారం పడుతుందని అన్నారు.అసంబద్ధంగా ఉన్నసర్దుబాటు ఉత్తర్వులనుసవరించాలని డిమాండ్ చేశారు.భోజనం బడులను తెరిపిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రిఉన్నబడులను మూసివేసేవిధానాలను అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్, సంపత్ రెడ్డి ,ఉప్పలయ్య, చీకటివెంకటరమనరసయ్య, విజయ్, మధుసూదన్, ప్రవీణ్ కుమార్, ప్రవంతి ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు స్పందించకపోవడంతో మరమ్మతులు చేస్తున్న గ్రామస్తులు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురం నుండి చిన్నాముప్పారంకు వెళ్ళే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరదలు ఉధృతంగా ప్రవహించి బ్రిడ్జికి ఇరువైపులా మట్టి పూర్తిగా కొట్టుకపోయి కనీస ద్విచక్ర వాహనం కూడా వెళ్లడానికి వీలు లేకుండా అస్తవ్యస్తంగా మారిన విషయం తెలిసిందే.ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులు మా గ్రామానికి వస్తారు కాని లక్ష్మీపురంకు సమస్య వచ్చిందంటే ఎవరు ముందుకు రావడం లేదంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు మార్గం గురించి అధికారులకు,పాలకులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో ముకుందా తండాకు చెందిన బాలు,భద్రు, రాజేష్,సురేష్,వీరన్నలు కలిసి స్వయంగా ద్విచక్ర వాహనాలు వెళ్లే విధంగా మార్గాన్ని ఏర్పాటు చేశారు.రైతులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళాలన్న,విద్యార్థులు పాఠశాలకు వెళ్ళాలన్న రోడ్డు మార్గం ఇబ్బందిగా మారిందని ఇప్పటికైనా అధికారులు,పాలకులు స్పందించి మరమ్మతులు చెప్పటాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎసల్ల రాజు,వచ్చాల పూర్ణచందర్ ను పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎసల్ల రాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకున్న అనంతరం హాస్పటల్ నుండి ఇంటికి రాగా విషయం తెలుసుకున్న సన్నీ గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆయనను పరామర్శించారు.దీంతో పాటు అదే గ్రామానికి చెందిన వచ్చాల ఉమారాణి సాంబయ్య దంపతుల కుమారుడు పూర్ణచందర్ కు ఇటీవల సర్జరీ కావడంతో సమ్మయ్య గౌడ్ పూర్ణచందర్ ను సైతం పరామర్శించారు.అనంతరం సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. బాధితులకు సమ్మయ్య గౌడ్ ఫౌండేషన్ నుండి ఎల్లవేళలా సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు.అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎసల్ల లింగయ్య,గోనె మోహన్,జీజుల సందీప్, కొమ్మనబోయిన రంజిత్, యానాల అశోక్, గూడూరు వినయ్, ఆవుల రాకేష్, ఏర్పుల శ్రీనాథ్,ఎల్లబోయిన భరత్,ఏనిగ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందు ధర్మం కోసం కృషి చేసిన మహనీయుడు దీన్ దయాళ్ పాండే



### డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ రావు

గీసుగొండసె ప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని మరియపురం గ్రామంలో పండిత్ దీన్దయాళ్ ఉపాధ్యాయ 108 వ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ రావ్ పండిత్ దీన్దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాళి ప్రసాద్ మాట్లాడుతూ పండిత్ దీన్దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మత మానవతా వాదీ అని, ఆయన ఒక మహనీయుడని,హిందు ధర్మం కోసం కృషి చేశారని అన్నారు.దీన్దయాల్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని, ఆయనలోని దేశభక్తిని పునికిపుచ్చుకోవాలని తెలిపారు.వారి యొక్క అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు.కార్యక్రమంలో బీజేపీ పరకాల గీసుగొండ మండల అధ్యక్షుడు జాన్ విక్రమ్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ ముల్కప్రసాద్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పగడాల రాజకుమార్ , జిల్లా కార్యదర్శి కూతురు రాజు ,మాజీ మండల అధ్యక్షుడు బిట్ల రాజు ,చోక్కం శ్రీనివాస్ ,అధికార ప్రతినిధి సల్ల సంబరాజు,ఎడకుల రాజిరెడ్డి, చిలువేరు యాదగిరి, ఆకులవెంకన్న, అల్లం కెదరి, ఎంబడి రాజశేఖర్, తుమ్మపల్లి శంకర్ రావు, తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు అడువల అఖిల్ , సందీప్,మాడిశెట్టి రాము, బాలరాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ ఖాతా

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పేరుతో ఫేక్ మెసేజ్ ల**

**మోసపూరితమైన మెసేజ్ లను నమ్మొద్దు, రెస్పాండ్ కావద్దు**

**వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి: కలెక్టర్ దివాకర టిఎస్**



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 25 ( మేజర్ న్యూస్): ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్బుక్లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు.కలెక్టర్ దివాకర టి. ఎస్.మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ+ 998886747021ఉజ్బెకిస్తాన్ నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్పే చేసి, స్క్రీన్షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

## శాంతి భద్రతలను మెరుగుపరచడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర,**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరె**



గణపురం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: శాంతి భద్రతలను మెరుగుపరచడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు అన్నారు. బుధవారం చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ సీసీ కెమెరాలు నేర నివారణ, ప్రజల రక్షణ పోలీసుల పనితీరును మరింత మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయని అన్నారు. గ్రామస్థులు సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. దొంగలను, నేరాలకు పాల్పడిన వ్యక్తులను, అల్లర్లుకు పాల్పడిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రజల సహకారం ఉండాలని, దత్తత తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటుకు. ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విడతల వారిగా నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. చెల్పూర్ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి, కెటిపిపి పరిశ్రమలున్నాయని తెలిపారు. చెల్పూర్ నుండి గూడెప్పాడు వరకు 660 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి వ్యాపారులు, ఉద్యోగులు, విదేశాల్లో స్థిరపడిన, ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని మన రాష్ట్రంలో సిసి కెమెరాలు ద్వారా పటిష్ఠ పర్యవేక్షణ జరుగుతుందని, ఇది ప్రజలకు చాలా ఉపయోగ కరమని తెలిపారు. త్వరలో గ్రామాలు, మండలాలు, ప్రధాన కూడళ్ళలో జిల్లా మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. 24 గంటలు నిశిత పరిశీలన ఉంటుందని అన్నారు. అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. శాంతి భద్రతలు పర్యవేక్షణ లో మన రాష్ట్రం ముందంజలో ఉందని తెలిపారు. రంగాపూర్ గ్రామంలో జరిగిన దొంగతనం సిసి కెమెరాలు పరిశీలన ద్వారా ఛేదించామని అన్నారు. నేరాలను త్వరగా డిటెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సిసి కెమెరాల్లో వాస్తవం నిక్షిప్తం అవుతుందని అన్నారు. భద్రత కోసం ఏర్పాటు చేసిన కెమెరాలు ప్రజలు సహకారం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కమిటీ పర్యవేక్షణ ఉంటుందని నేరాల ఆధారాలు, ప్రమాదాలు త్వరితగతిన గుర్తించి శిక్షలు అమలయ్యేలా సిసి కెమెరాలు పని చేస్తాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకారం అందించిన దాతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎస్పీ సంపత్ రావు చిట్యాల సిఐ డి మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## కోనాపురం ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

చెన్నారావుపేట సెప్టెంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కోనాపురం ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ బిల్డర్ నలబాల రవికుమార్ ఆర్ఓ ప్యూరిఫైర్ ను బుధవారం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తన బిజినెస్ రంగంలో వచ్చిన సంపాదన లో 10 శాతం డబ్బులు పేద విద్యార్థులకు సహాయం చేయడం జరుగుతుందన్నారు. చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ మాట్లాడుతూ ప్యూరిఫైర్ వాటర్ త్రాగడం వలన అనేక జబ్బులు దూరం అవుతాయన్నారు.ఈ వాటర్ ను ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ప్యూరిఫైర్ వాటర్ ఉంటే విద్యార్థులకు ఎలాంటి జబ్బులు రావని తెలిపారు. ప్యూరిఫైర్ వాటర్ ను త్రాగడం వలన మన శరీరంను ఆరోగ్యం ను రక్షిస్తూ అనేక జబ్బులను దూరం చేసే ఆరోగ్య ప్రధాయని అని పిఆర్టియు మండల అధ్యక్షులు పూజారి సురేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్యూరిఫైర్ దాత నలబాల రవికుమార్ ను అలాగే ఇటీవల పిఆర్టియు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఈదునూరి రవీందర్ రెడ్డి, మండల పిఆర్టియు అధ్యక్షులుగా ఎన్నికైన పూజారి సురేందర్ గౌడ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరగంటి ఆంజనేయులు, పరిపాటి సుధాకర్ రెడ్డి, మంచాల రమేష్, రవీందర్, అజాం, సుభాష్, సుష్మ, అశోక్, రవి, భాస్కర్, రాజేష్, సిఆర్పీలు సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి పాఠశాల ఉపాధ్యాయుల దాతృత్వం



చెన్నారావుపేట సెప్టెంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థి చిలపాక వినయ్ కుమార్ రచించిన బతుకమ్మ పాట వీడియో చిత్రీకరణ కోసం ఉప్పరపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులంతా కలిసి ప్రోత్సాహకంగా రూ. 5 వేల 100, బదిలీ పై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయురాలు మమత రూ.5 వేలు పాటను రచించిన వినయ్ కి వీడియో చిత్రీకరించడానికి నగదును బుధవారం అందించారు.అనంతరం రచయితగా మునుముందు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం.జయ, బదిలీ పై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, మొగిలి, సుందర్, సతీష్ కుమార్, వీరగోని స్వప్న, రమాదేవి, చింతకింది ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ జాగరణ సమితి నూతన ఉత్సవ కమిటి ఎన్నిక

**రావణసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గా గండ్రకోట కుమార్**

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో రావణాసుర వధ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. సుమారు 150 మంది సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నికలో ఉత్సవ కమిటి అధ్యక్షుడిగా గండ్రకొటి కుమార్ యాదవ్ ఎకగ్రివంగా ఎన్నుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గండ్రకోట కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా రావణాసుర వద కార్యక్రమాన్ని ధర్మ జాగరణ కమిటి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పర్వదినము అని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులుగా ఓడ రాజు గౌడ్, రాసమల్ల శివాజీ, గుండెబోయిన రమేష్, గాదం దేవేందర్, అనుముల సురేష్, ఎలుకతుర్తి శ్రీహరి, వజ్జే లింగన్న, ప్రధాన కార్యదర్శులు నూనె శ్రీనాథ్, సింగరవేణి వెంకటయ్య యాదవ్, గండ్రత్ ప్రవీణ్, సహాయ కార్యదర్శులు రాయించు నాగరాజు, బైకాని రాజశేఖర్, కన్వీనర్ కుమార్ పాడ్య, కోశాధికారి మాదారి జనార్ధన్, సహ కోశాధికారి పాడ్య చంటి, ప్రచార కార్యదర్శి భూమ నరేష్, మెడుదుల మమన్ యాదవ్, కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి అరుణ్ , జర్పుల పవన్, కోరిక సాయిరామ్ నాయక్, వల్లపు అర్జున్, మీడియా ఇంచార్జ్ సంఘ రంజిత్, గుగ్గిళ్ళ సుజన్ తదితరులను ఎన్నుకున్నారు.








# కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎండ గట్టాలె

మొదటి పేజీ తరువాయి..

అధికార పార్టీగా ఉన్నామని తెలిపారు. ఇప్పుడు మనం పోషిస్తున్న ప్రతి పక్ష పాత్ర మనకు కొత్త కాదని రాష్ట్రంలో చాలా మంది మన దిక్కు చూస్తున్నారని చెప్పారు. ఈ సమయంలో పార్టీని బలోపేతం చేసుకోవాలన్నారు. తప్పుడు ప్రచారాల కారణంగా మనకు దగ్గరగా ఉన్న వర్గాలు దూరమయ్యాయని, మన మీద ఎన్నో రకాలుగా దుష్ప్రచారాలు చేస్తూ చెప్పిన అబద్దాన్ని పదే పదే చెబుతూ యూట్యూబ్ లలో మన మీద మనకే అనుమానం వచ్చేలా చేశారని పేర్కొన్నారు. అయినా సరే ఈ ఓటమి కూడా మనకు మంచిదేనన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన దిక్కు మాలిన మాటలే మాట్లాడుతున్నాడని ప్రభుత్వాన్ని నడుపుడంటే మాటలు చెప్పినంత ఈజీ గా ఉండదని ఇప్పుడు అర్థమవుతుందన్నారు. మళ్లీ నాలుగేళ్లలో కేసీఆర్ గెలిపించుకో వాల్సి ఉందన్నారు. కొంత మంది పార్టీ నుంచి పోతే పోనివ్వండి కుండ పగిలిన సరే కుక్క బుద్ధి తెలుస్తదన్నారు. పెద్ద పెద్ద నాయకులు మంచి మంచి పదవులు తీసుకొని పార్టిని వదిలి వెళ్లారని వాళ్లను పచ్చి బూతులు తిట్టిన రేవంత్ రెడ్డి చుట్టు సిగ్గు లేకుండా తిరుగుతున్నారని చెప్పారు. మన ఎమ్మెల్యేలే కొట్టుకున్నారని శ్రీధర్ బాబు మాట్లాడుతున్నాడని సిగ్గు ఉండాలన్నారు. స్టేషన్ ఘన్పూర్‌లో బరాబర్‌గా ఉప ఎన్నిక వస్తదని తప్పకుండా మనమే గెలు స్తామ న్నారు. స్టేషన్ ఘన్పూర్‌లో రాజయ్య మన క్యాండిడేట్ అని ఇప్పటికే కేసీఆర్ ప్రకటించారని చెప్పారు. చిట్టినాయుడు వాళ్ల అన్నదమ్ములు రాష్ట్రాన్ని దోచుకుంటు న్నారని మంత్రులు ఎక్కడికక్కడ దోపడీల కు పాల్పడుతున్నారని పేర్కొన్నారు .ముఖ్యమంత్రి అమెరికా పోతే ఆయన తమ్ముడే ముఖ్యమంత్రిలో 1000 కోట్లుఒప్పందం కుదుర్చుకున్నాడని పేర్కొన్నారు. బావ మరది కంపెనీకి 2 కోట్లు లాభం ఉంటే 1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు రాష్ట్రం మీద స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారన తెలిపారు. ప్రభుత్వం తీరు చూసి కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అనంతం మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

## ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మంత్రి సీతక్క

ఏటూరునాగారం, సెప్టెంబర్25( మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం లోని స్థానిక వై జంక్షన్ దగ్గర రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పంచాయతీ రాజ్ గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కలిసి విగ్రహ ఆవిష్కరణ చేశారు.అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వారి వృత్తి నే ఇంటి పేరుగా మార్చుకున్న మేధావి అని కొనియాడారు. ఐలమ్మ తన జీవితం భూమి కోసం





భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడి,తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయురాలు అని అన్నారు.మండల కేంద్రంలో అసలైన ప్రదేశం లో ఇలాంటి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో రజక సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఐలమ్మ మనవరాలికి మహిళా సంక్షేమం లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి ఇచ్చారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, ములుగు జిల్లా ఓఎస్డీ మహేష్ భగవత్ గీతే స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సిఐ అనుముల శ్రీనివాస్ పలువురు అధికారులు రజక సంఘం జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు ముక్కెర లాలయ్య, కోశాధికారి భిక్షపతి,ప్రధాన కార్యదర్శి పర్వతాల ఎల్లయ్య, తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణ పనులు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్25,మేజర్ న్యూస్ (సూర్య): చెరువు కట్టపై సుందరీకరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని కంబాల చెరువు, కట్టను సందర్శించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజల సౌకర్యార్థం, ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలతో సరదాగా గడపడానికి వీలుగా చెరువు కట్టపై, సుందరీకరణ పనులు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్క్, లకు ప్రతిపాదనలు (యాక్షన్ ప్లాన్) సిద్ధం చేయాలని, సంబంధిత మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# పామాయిల్ సాగుతో అధిక లాభాలు

### కేంద్రం దిగుమతి సుంకం పెంచడంతో

### పెరగనున్న ఆయిల్ పామ్ గెల ధర

### ఆయిల్ పామ్ సాగు లో రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు 5వ స్థానం

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్); పామ్ ఆయిల్ సాగుతో రైతులు మంచి లాభాలు గడించొచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.దేశంలో వంట నూనెల వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని జిల్లాలో అధిక శాతం సాగు చేస్తున్నందున రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో ఉన్నామని కలెక్టర్ తెలిపారు. వంట నూనెల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పామాయిల్ సాగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. ఇందుకు గాను రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇస్తుందన్నారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని అందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు. ఆయిల్ పామ్ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల సబ్సిడీలు ఇస్తున్నాయని, మొక్కల అందజేత నుంచి డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు, తదితర వాటికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కృషితో కేంద్రం దిగుమతి సుంకాన్ని 5.5% నుంచి 27.5%కు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో ఆయిల్ పామ్ గెల ధర టన్నుకు రూ.16,500 పెరిగే అవకాశమున్నందున ఇక పామాయిల్ రైతుకు మంచి ధర పలికి మేలు జరుగనుంది.తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్పామ్ సాగు విస్తీర్ణం, ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, రైతును ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు మార్గాల్లో కృషి చేస్తోందన్నారు.రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలంటే ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి, దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనే విధంగా చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున లేఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఫలితంగా సెప్టెంబర్ 13న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5% నుంచి 27.5%కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం టన్నుకు రూ.14,392 ధర ఉండగా, సుంకం పెంచడంతో టన్నుకు రూ.1500 నుంచి రూ.1700 వరకు పెరిగి, రూ.16,500 ధర పలకనుందన్నారు.ఈ పంట సాగుతో 4-30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం పొందవచ్చన్నారు. చీడపీడల బెడద ఉండదన్నారు. వేరుశనగ, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు, తదితర అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. బ్యాంకుల ద్వారా రుణ సాయం అందుతుందన్నారు. 2024-25 సంవత్సరానికి గాను 792 ఎకరాలకు డ్రిప్ పరికరాలకు పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు.1225 ఎకరాలకు గాను మొక్కలని పంపిణీకి పరిపాలన మంజూరు చేయగా, ఈ వార్షిక

| మండలం | రైతులు | ఎకరాలు |
|---|---|---|
| బచ్చన్నపేట | 250 | 816.74 |
| జనగామ | 203 | 657.82 |
| నర్మేట | 99 | 307.04 |
| తరిగొప్పుల | 96 | 326.12 |
| దేవరుప్పుల | 175 | 601.16 |
| కొడకండ్ల | 82 | 345.16 |
| పాలకుర్తి | 215 | 715.86 |
| లింగాల ఘనపుర్ | 202 | 694.95 |
| చిల్పూర్ | 76 | 333.05 |
| రఘునాథపల్లి | 237 | 852.36 |
| ఘనపూర్ (స్టేషన్) | 160 | 525.97 |
| జాఫర్గఢ్ | 159 | 479.49 |
| మొత్తం | 1954 | 6655.72 |



ప్రణాళికలో భాగంగా 875 ఎకరాల్లో రైతులు మొక్కలను నాటారన్నారు .2021 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 6655 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటడంతో ఇప్పుడు జనగామ జిల్లా రాష్ట్రంలోనే 5వ స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. జనగామ జిల్లాలోని మండలాల వారిగా ఈ పంట సాగు చేస్తున్న వారి వివరాలను కలెక్టర్ తెలియజేశారు.

1) పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన అనంతరావు, రామారావు, సుజాతలు 2021-22 సంవత్సరంలో తమ 36 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటగా, ప్రస్తుతం తోట వయసు 38 నెలలు.ఈ తోటలో ఏప్రిల్ 2024 నుంచి గెలలు కోయడం మొదలు పెట్టగా, ఇప్పటి వరకు 10 దఫాల్లో 70 టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు దీని ద్వారా వారు ఇప్పటివరకు రూ. 9,83,210 ఆదాయం పొందామన్నారు2 ) జిల్లాలోని నర్మేట మండలం, హన్మంతాపూర్ గ్రామానికి చెందిన ఆల నారాయణ 2021-22 సంవత్సరంలో తమ పది ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటగా, ప్రస్తుతం తోట వయసు 34 నెలలు. ఈ తోటలో గెలలు కోతకు సిద్ధంగా ఉన్నాయన్నారు.



## గ్రామాల్లో నీటిని సకాలంలో అందించడంలో

# వాటర్ మెన్ పాత్ర కీలకం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పర్వతగిరి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: గ్రామాల్లో నీటిని సకాలంలో, సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందించడంలో వాటర్ మెన్ పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం పర్వతగిరి మండలంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటిని సకాలంలో, సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందించడంలో వాటర్ మెన్ పాత్ర కీలకమన్నారు. అలాంటి వాటర్ మెన్ కు అన్ని విషయాలపై అవగాహన ఉండడం ఎంతో అవసరమన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతుల్లో వారికి యంత్రాలు,





మోటార్లు, వాటిని ఎలా ఉపయోగించాలి... ఏదైనా సమస్య వస్తే ఎలా పరిష్కరించాలనే వాటిపై శిక్షణ ఇస్తారని తెలిపారు. వీటిని వాటర్మెన్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంపులు, మోటర్లు పాడైతే వెంటనే మరమతులు చేయాలన్నారు. నీటిని శుభ్రంగా అందించాలని, క్లోరినేషన్ చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ, డిపిఓ రామిరెడ్డి, జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారి సురేష్,ఎంపిడిఓ శంకర్, తహసీల్దార్ వెంకటస్వామి, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు,గ్రామ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్: రాజీ మార్గం రాజమార్గమని, పగ, ప్రతీకారాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసుల్లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులలో ఇతర రాజీపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్ళు, పోలీసులు రాజీపడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను, పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.




## పిఆర్టియు జిల్లా అధ్యక్షులుగా ఈదునూరి రవీందర్ రెడ్డి

చెన్నారావుపేట సెప్టెంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): పిఆర్టియు వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఈదునూరి రవీందర్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిఆర్టియు వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం జడ్పీ హాల్ వరంగల్ లో జరిగింది. ఈ సమావేశంలో రెండవ సారి ఏకగ్రీంగా నూతన జిల్లా అధ్యక్షులుగా చెన్నారావుపేట మండలానికి చెందిన ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ గఫార్, ఉపాధ్యక్షుడిగా మోతె ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శిగా నరసింహారెడ్డిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన బాధ్యులకు చెన్నారావుపేట పిఆర్టియు మండల అధ్యక్షులు పూజరి సురేందర్, ప్రధాన కార్యదర్శి బానోతు వెంకన్నలు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు అందించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్ అందించాలని, గురుకుల పాఠశాలలకు పనివేళల్లో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



ఆత్మకూరు, సెప్టెంబర్ 25,(సూర్య న్యూస్): జన సంగ్ వ్యవస్థాపకులు భారతీయ జనతా పార్టీ మూల పురుషుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బుధవారం వారి చిత్రపటానికి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ మెగా మెంబర్షిప్ కార్యక్రమంలో భాగస్వాములం అవుదాం అని కోరుతూ ప్రతి బూత్ లో 200 సభ్యత్వాలు చేయాలని కార్యకర్తలకి సూచించడం జరిగిందన్నారు. భారత దేశాన్ని అభివృద్ధి పథంలోఅంత్యోదయ విధానంతో సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని మానవాళికి దిశానిర్దేశం చేశారన్నారు. కాగా నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రజా సంక్షేమంలో,అభివృద్ధిలో నిర్మితమవుతున్న వికసిత భారత్ లో మనము భాగస్వామ్యం కావాలని ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తలు గల పార్టీలో సభ్యులుగా చేరాలని కోరుతూ ఈ రోజు ఆత్మకూరులో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి,,సభ్యత్వ మండల ప్రముఖ్ ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,,మండల ప్రధాన కార్యదర్శి,సభ్యత్వ మండల సహ ప్రముఖ్ బయ్య పైడి ఆచార్య,, బూత్ అధ్యక్షులు యాద కుమారస్వామి,, కొక్కరకొండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ జిల్లా కార్యదర్శి కూతురు రాజు జన్మదిన వేడుకలు

గీసుగొండ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి కూతురు రాజు జన్మదిన వేడుకలు పరకాల బీజేపీ ఇంచార్జి డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ రావ్ ఆద్వర్యంలో మండలంలోని ఉకల్ క్రాస్ వద్ద జన్మదిన కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షుడు జాన్ విక్రమ్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పగడాల రాజకుమార్ ,మాజీ మండల అధ్యక్షుడు బిట్ల రాజు ,చోక్కం శ్రీనివాస్ ,అధికార ప్రతినిధి సల్ల సంబరాజు,ఎడకుల రాజిరెడ్డి, చిలువేరు యాదగిరి, ఆకుల వెంకన్న, అల్లం కెదరి, ఎంబడి రాజశేఖర్, తుమ్మపల్లి శంకర్ రావు, తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు అడువల అఖిల్ , సందీప్,మాడిశెట్టి రాము, బాలరాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడాలి

### మానసిక వైద్య నిపుణులు భరత్ కుమార్



గీసుగొండ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : విద్యార్థులు పరీక్షల భయంతో మానసిక ఆందోళన పడకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ భరత్ కుమార్ అన్నారు.బుధవారం గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెలిమానస్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు.విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడి ఏకాగ్రతతో చదువు పై దృష్టి సారించాలని సూచించారు.ఒక లక్ష్యాన్ని నిర్ధారించుకొని ఆ లక్ష్యం కోసం నిరంతరం శ్రమించాలని,అందుకోసం తగిన సమయాన్ని కేటాయించాలని పేర్కొన్నారు .మనిషి నిరంతర విద్యార్థి అని ఎప్పుడు ఏదో ఒకటి నేర్చుకోవాలన్నారు.చదువుతోపాటు మంచి నడవడిక ,సమయపాలన పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రావు, స్టూడెంట్ కౌన్సిలర్ రాజకుమార్, అధ్యాపకులు రమణాకర్, శశిధర్ ,మహేందర్ ,వెంకట్ నారాయణ, ప్రసాద్ ,శ్రీనివాస్ , జ్యోతి, చందన, రమేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారిగా రేగ కేశవరావు



తాడ్వాయి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి మండల ఇన్చార్జి విద్యా శాఖ అధికారిగా మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఇంద్రనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న రేగా కేశవ రావు బుధవారం ఇంచార్జి ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇన్చార్జి ఎంఈఓ గా పనిచేస్తున్న యాప సాంబయ్య గీసుకొండ మండలం ధర్మారం జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై వెళ్లారు.దీంతో ఎంఈఓ పోస్ట్ ఖాళీగా ఉండటంతో రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు తాడ్వాయి మండల ఎంఈఓ గా కేశవరావు నియమిస్తు ఉత్తర్వులుజారీ చేశారు. దీంతో కేశవరావు ఇన్చార్జి ఎంఈఓ గా పదవిబాధ్యతలు చేపట్టారు.దీంతో స్థానిక ఉపాధ్యాయులు ఆయనను శాలువాలు, బొకేలతో సన్మానించి ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు,డాటా ఎంట్రీ ఆపరేటర్ కోకిల సారయ్య,సిఆర్పిలు కళ్యాణి వసంతరావు, రవికుమార్,నరేష్ ఐ ఈ ఆర్ పి సుమ, ఉపాధ్యాయులు శంకర్, లక్ష్మయ్య, రేణుక,రజిత చంద్రారెడ్డి, స్రవంత్,స్వామి వనిత తదితరులున్నారు.

# పాఠశాల జ్ఞాపకాలు మావెంటే ఉన్నాయి

### 11 ఏళ్ల అనుబంధాన్ని మర్చిపోలేం
### సన్మాన సభలో బదిలీ ఉపాధ్యాయ బృందం
### ఉపాధ్యాయులకు విద్యార్థుల ఘన వీడ్కోలు

గణపురం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: పాఠశాల జ్ఞాపకాలు మావెంటే ఉన్నాయని మోడల్ పాఠశాల కళాశాలతో 11 ఏళ్ల అనుబంధాన్ని మర్చిపోలేమనిసన్మాన సభలో బదిలీ ఉపాధ్యాయ బృందం అన్నారు. బుధవారం గణపురం మోడల్ పాఠశాలలో గతవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల నూతన ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో







ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం నుండి తాము ఇక్కడే పని చేశామని 11 ఏళ్లపాటు తమకు పాఠశాలతో అనుబంధం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోకుండా బదిలీపై వెళ్లడం ఆవేదన కలిగిస్తున్నా బదిలీలు సహజమని వారు సందర్భంగా అన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నారని వారిని చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. మళ్లీ అవకాశం ఉంటే మోడల్ పాఠశాలలో పనిచేసేందుకు తప్పకుండా వస్తామని విద్యార్థుల ఘన వీడ్కోలును మర్చిపోలేమని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శాలువాలు పూలమాలలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం విద్యార్థులు 11 ఏళ్లపాటు ఉపాధ్యాయ బృందంతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ కంటతడి పెట్టారు.



## యుఎస్ఎ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంపికైన ఎల్ఐసి ఏజెంట్ జొన్నల రవిందర్

### రాఘువాపూర్ వాసికి అరుదైన
### గౌరవం హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

టేకుమట్ల సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : యుఎస్ఏలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి హనుమకొండ జిల్లా పరకాల బ్రాంచి ఎస్ఐసి ఏజెంట గా విధులు నిర్వహిస్తున్న జొన్నల రవిందర్ యూఎస్ఏ లో నిర్వహించే సమావేశానికి ఎంపిక కావడంతో పరకాల బ్రాంచ్ ఏజెంట్లతో పాటు ఏజెంట్ల సంఘం నాయకులు బుధవారం ఘనంగా అభినందించారు. ఏజెంట్ రవిందర్ త్వరలో యూఎస్ఏ లో జరిగే ప్రఖ్యాతి గాంచిన మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎండి ఆర్టికి ఎన్నికైన సందర్భంగా పరకాల బ్రాంచి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జీవిత బీమా (ఔఐఇ) ఏజెంట్ గా అంచలంచెలుగా ఎదిగి ఎం డి ఆర్ టి గా ఎంపికైన రవిందర్ ను పరకాల ప్రాంత లైఫ్ ఇన్స్యూరెన్స్ చీఫ్ మేనేజర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ మేనేజర్ విశ్వనాథన్, పరకాల బ్రాంచి మేనేజర్ కోట్యానాయక్, ఏబీఎం అరుణ్ మిత్ర, డెవలప్మెంట్ ఆఫీసర్ మహమ్మద్ ఖలీద్, తోటి ఏజెంట్లు మిత్రులు యండిఆర్టిగా ఎంపికైన రవిందర్ ని పరకాల జీవిత బీమా బ్రాంచ్ కార్యాలయంలో పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భూపాలపెల్లి జిల్లా రాఘువాపూర్ గ్రామ నివాసి ఐన జొన్నల రవీందర్ ఇలాగే పాలసీదారులకు సేవలందిస్తూ పట్టుదలతో మరిన్ని ఉన్నతమైన స్థానాలకు ఎంపిక కావాలని వారిని అభినందిస్తూ కోరుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన జొన్నల రవీందర్ కు అరుదైన అవకాశం లభించడంలో రాఘవపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిధులు విడుదల కాక... నిలిచిపోయిన నిర్మాణ పనులు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనం లేక పలు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద 28 లక్షలతో గత ఏడాది క్రితమే గ్రామపంచాయతీ కోసం నూతన భవనాన్ని మంజూరు చేయడంతో శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు చేపట్టి మధ్యలో నిలిపి వేశారు.ఇతర గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు పూర్తయినప్పటికీ లక్ష్మీపురం విషయానికొస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది.ఈ విషయంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపి వేసినట్లు సమాచారం ఇచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నిర్మాణ పనులు పూర్తి చేయించి లక్ష్మీపురం గ్రామస్తులకు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని అందించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



**నూతన పాలకవర్గం ఏర్పాటు అయ్యేలోగా**
**గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలి**
**చిరగోని కిరణ్ గౌడ్, లక్ష్మీపురం గ్రామస్తుడు**



పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యి నూతన పాలకవర్గం ఏర్పాటు అయ్యేలోగా గ్రామపం చాయతీ భవనాన్ని అందించాలి.సరైన గ్రామపంచా యతీ భవనం లేక గ్రామానికి సుమారు 1కిలో మీటర్ దూరంలో గల మంగళ్ తండాలో మూత బడ్డ పాఠశాలలోనే రెండు కార్యాలయాలను కొనసాగిస్తున్నారు. గ్రామ ప్రజలు ఏదైనా సమస్య గురించి కార్యదర్శికి తెలియజేయాలంటే కిలోమీటర్ దూరం నడిచి వెళ్లాల్సి వస్తుంది.కావున నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి నూతన భవనాన్ని గ్రామ ప్రజలకు అందించాలి.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



చెన్నారావుపేట సెప్టెంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండలంలోని గొల్లపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన నరహరి ఇంద్రారెడ్డి, సారంగపాణిలు ఇటీవల బదిలీపై వెళ్లారు. దీంతో వారికి పాఠశాల ఆవరణలో గ్రామస్తులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే వారు పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ రమేష్, గ్రామస్తులు బొమ్మెర సతీష్, గుగులోతు రామచందర్, గొస్కుల రాజు, అంగన్వాడీ టీచర్ బానోతు జ్యోతి, ఆశ కార్యకర్త శారద, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అడుగడుగునా శుభ్రపరిచేది గ్రామపంచాయతీ కార్మికులే

### జిపి కార్మికులకు సానిటేషన్ వస్తువుల పంపిణీ
### ఎంపీడీవో బాలరాజు
### అంగన్వాడి కేంద్రాలలో మధ్యాహ్న భోజనాన్ని
### పరిశీలించిన ఎంపీడీవో

నెల్లికుదురు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్(సూర్య): గ్రామాల నుండి పట్టణాల వరకుప్రతి ప్రదేశాన్ని శుభ్రపరిచేదిగ్రామపంచాయతీ కార్మికుల అని ఎంపీడీవో బాలరాజు అన్నారు. బుధవారం స్వచ్ఛతాహి సేవకార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది కికండువాలతో పాటు సాని టేషన్ వస్తువులను ఎంపీడీవో బాలరాజు,ఎంపీవో పద్మ పంపిణీ చేశారు. గ్రామపం చాయతీ సిబ్బందికిప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి నందనాదేవి వైద్య పరీక్షలు నిర్వహించినఅనంతరం అంగన్వాడి టీచర్లతోస్వచ్ఛతాహి సేవపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి,అంగన్వాడి కేంద్రాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూపరిసరాలను పరిశుభ్రంగాఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలనిచిన్నతనం నుండి పిల్లలకు అర్థమయ్యే రీతిలోనేర్పించాలని అన్నారు.పిల్లలు తినే ఆహారంనాణ్యమైనవిగాఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శివేద రాజేష్,







అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలుఆశాలు గ్రామ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఆరోగ్య అవసరాలు తీర్చడంలో

# ఫార్మసిస్టుల పాత్ర అద్భుతం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య




గోవిందరావుపేట, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచ ఆరోగ్య అవసరాలు తీర్చడంలో ఫార్మసిస్టుల పాత్ర అద్భుతమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య అన్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్టుల జిల్లా అధ్యక్షులు చింత వినోదర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మాసిటీ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య డిఎంహెచ్ హాజరయ్యారు. అదేవిధంగా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రణధీర్ డిఐఓ, డాక్టర్ శ్రీకాంత్ పిఓ ఎంసిహెచ్,డాక్టర్ చంద్రకాంత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ వైద్యాధికారి వచ్చినారు. అలాగే జిల్లాలోని ప్రతి పీహెచ్సీలోని ఫార్మసిస్టులందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. దీని ఆ ఫార్మసిస్టుల సంఘం జనరల్ సెక్రెటరీ కుంజ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి హిమ కిరణ్, ట్రెజరర్ పి సంధ్యారాణి, జాయింట్ సెక్రెటరీ మోకాల స్వామి, జాయింట్ సెక్రెటరీ సిద్ధబోయిన వెంకటేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది దీనిలో భాగంగా డిఎం అండ్ హెచ్ వో ఫార్మసిస్టుల యొక్క ఆవశ్యకత ను మరియు వారి యొక్క ప్రాముఖ్యతను కొనియాడారు. అదేవిధంగా వారి యొక్క సేవలను ప్రజలకు ఎల్లవేళలా అందించాలని సూచిస్తూ సందేశాన్ని అందించడం జరిగింది.

### యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



జఫర్ గడ్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: యువత విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని జాతీయ సేవా పథకం అధికారి బి రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ పోల్ రాజు అధ్యక్షతన జాతీయ సేవా పథకం దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం అధికారి బి రాజు మాట్లాడుతూ దేశంలో ఉన్న యువతకు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే విధంగా నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి, విద్యార్థి లో నిగూడమై ఉన్నా తెలివితేటలను సామాజిక స్పృహను సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో జాతీయ సమైక్యతను చాటిచెప్పుతుంది. పరిసరాల పరిశుభ్రత అనేక అవగాహన కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలి



చిట్యాల, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: గ్రామాలలో అభివృద్ధి పారిశుద్ధ్యం ఇంటి పన్ను వసూలలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం చిట్యాల,మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల పంచాయతీ కార్యదర్శులు, కారోబార్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పారి శుద్ధ్య నిర్వహణ, త్రాగు నీరు, ఇంటి పన్ను వసూలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రాబోయే సద్దుల పండుగ బతుకమ్మ, దసరా పండుగకు ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి ఏ రామకృష్ణ, టేకుమట్ల మండల పంచాయతీ అధికారి సురేష్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: జి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసే మెగా వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జిఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపురం మండలం బస్వరాజుపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ట్రస్టు బృందాన్ని స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ దేవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాసత్ యాప్ పై అవగాహన



చిట్యాల, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రసాసత్ యాప్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి మాట్లాడుతూ ప్రసాసత్ యాప్ ద్వారా 21 రకాల డిజిబులిటీస్ ని గుర్తించడంలో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ ద్వారా స్క్రీనింగ్ చేసి పిల్లల వైకల్యాన్ని గుర్తించడం జరుగుతుందని ఏంఈవో రఘుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ కృష్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి నరేష్, ఆర్ పి లు కుసునపు కిరణ్ కుమార్, సంద మహేందర్, చిక్కుల నరేష్ పాల్గొన్నారు.

### ఇంచార్జ్ ఎంఈఓగా పొడెం మేనక



మంగపేట, సెప్టెంబర్ 25, సూర్య (మేజర్ న్యూస్): మంగపేట ఇంచార్జ్ ఎంఈఓగా పొడెం మేనక బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని జడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పొడెం మేనక ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇంచార్జ్ ఎంఈఓ గా అదనపు బాధ్యతలు చేపట్టినట్లు ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మార్సీ సిబ్బందితో పాటు మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిమ్మంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనక సత్యనారాయణ, పిఆర్ టి యు మండల అధ్యక్షులు చందా భద్రయ్య, ప్రధాన కార్యదర్శి మ ద్దెల నాగేశ్వరరావు యుటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు పురు షోత్తం ప్రధాన కార్యదర్శి జాటోత్ సురేష్ నాయక్ మరియు ఎన్ రాంబాబు, విష్ణు మూర్తి, నాగభూషణం మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల నూతన విద్యాశాఖ అధికారిగా కాలేరు యాదగిరి

### ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన కాలేరు యాదగిరి



కేసముద్రం,సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, పెనుగొండ జిల్లా పరిషత్ హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి బుధవారం కేసముద్రం మండల నూతన విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి కి మాజీ మండల విద్యాశాఖాధికారి కొత్త జగన్మోహన్ రెడ్డి, కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు తోపాటు మండల విద్యా వనరుల కేంద్రం ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి,సీఆర్పీ లు మహమ్మద్ సుల్తానా,నేరెళ్ల పద్మ,ఐ.ఇ.ఆర్.పి. ఉపేందర్,మెసెంజర్ బానోత్ బిక్షపతి స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు బానోత్ దేవ్ సింగ్, ఉపాధ్యాయులు వేలంగిని మేరీ ,ప్రణీత,అనిత,విజయ్ చందర్,జావెదుల్లా బేగ్ కె.భాస్కర్,ప్రమోద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం.భీముడు, గుడిబోయిన గోపీక్రిష్ణ, వోమ సంతోష్ తదితరులు నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన కాలేరు యాదగిరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన మండల విద్యాశాఖాధికారిగా సుధాకర్



టేకుమట్ల.సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా టేకుమట్ల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మండల నోడల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న చిదిరాల సుధాకర్ ను మండల విద్యాధికారిగా నియామకం చేయబడింది. ఈ సందర్భంగా టేకుమట్ల మండల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నూతన మండల విద్యాధికారి సుధాకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం బాధ్యతలు స్వీకరించిన విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించి మంచి ఉపాధ్యాయులుగా పేరు సంపాదించాలని అలాగే ఉపాధ్యాయుల పరస్పర సహకారంతో విద్యార్థులను మంచి బావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెరుపటి ఆనంద్,కవిత,పంకజ అనిత, ప్రకాశ్,విద్యారాణి,తిరుపతి, కృష్ణారావు,రంగారెడ్డి, మహేందర్,చాగంటి ఆనంద్, అనురాధ,రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో స్టేషన్ ఘనపూర్ ముందంజ



స్టేషన్ ఘనపూర్, సెప్టెం బర్ 25,మేజర్ న్యూస్ (సూర్య): టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు నియోజకవర్గంలోమహిళ కాంగ్రెస్ ఆన్లైన్ సభ్యత్వ నమోదు చేయడంలో స్టేషన్ ఘనపూర్ ముందంజలో ఉందని నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. బుధవారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ డివిజన్ కేంద్రంలోని సింగపురం ఇందిర కార్యాలయంలో సమావేశంలో వారు మాట్లాడారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గడపగడపకు విజయవంతం చేస్తున్నమన్నారు. జనగామ జిల్లాలోనే మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముందంజలో ఉంచుతామన్నారు. దేశంలోనే మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీనీ మహిళలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. దేశంలో బిజెపి పార్టీ చేస్తున్న అరాచకాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున మహిళలు సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆడపడుచులు ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారని పేర్కోన్నారు. జాతి, మత తేడా లేకుం డా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయంతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి వడ్లూరి మౌనిక , స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాజుల రజనీ , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి ,స్టేషన్ ఘనపూర్ మహిళా మండలాధ్యక్షురాలు చింత జోత్స్న , ధర్మసాగర్ మోటే యామిని, చిల్పూర్ శోభా, మండల ప్రధాన కార్యదర్శి నారగోని, చిల్పూర్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు తాడగొని సుప్రియ , కొంతం కొమురమ్మ, నారగోని సరిత , కొయ్యాడ గట్టమ్మ , గడ్డం స్వరూప పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక వికాసానికి దోహద పడతాయి

### క్రీడాకారులు క్రీడలు క్రీడాస్ఫూర్తితో ఆడాలి

### స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్25,మేజర్ న్యూస్(సూర్య):క్రీడలు క్రీడాకారుల మానసిక వికాసానికి దోహదపడతాయని ఆర్డీవో డిఎస్ వెంకన్న అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుకుసుమ రమేష్ అధ్యక్షతన బుధవారం 14 సంవత్సరాలు,17 సంవత్సరాల బాలురకు నిర్వహిస్తున్న కబడ్డీ, కోకో,వాలీబాల్ మండల స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఎంపికల క్రీడల






కార్యక్రమానికి ఆర్డీవో డిఎస్ వెంకన్న ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ క్రీడలుక్రీడాకారుల మధ్య స్నేహ భావాన్ని పెంచుతాయని శారీరక దారుఢ్యానికి ఉపాయోగపడతాయని తెలిపారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడలు ఆడాలని పేర్కొన్నారు. నిర్వాహకులు మండల స్థాయిలో మంచి క్రీడా ప్రతిభను కలిగిన విద్యార్థులను ఎంపిక చేయాలని తెలిపారు. క్రీడలు అనేవి విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండడానికి, ఉత్సాహంగా అన్ని కార్యక్రమాలలో పాల్గొనడానికి సహకరిస్తాయన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ డి.వెంకటేశ్వర్లు,ఎంపీడీవో అనుముల విజయశ్రీ,సీఐ జి వేణు, మండల విద్యాశాఖ అధికారి జి కొమురయ్య, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఎం. సంపత్ కుమార్, శివునిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎండి దస్తగిరి, క్రీడా కన్వీనర్ కొండ రవి,పీడి.శ్రీనివాస్, వి.చంద్రశేఖర్, రెడ్డి,టి.వెంకటేశ్వర్లు, గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, సుభాష్,సుధాకర్, చందర్, రాజు, మహేందర్, మంజుల, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### హాజరైన పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

పరకాల రూరల్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ నడికూడ మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రామకృష్ణాపురం .కంటత్మకూర్. ధర్మారం ముస్తాలపల్లి .గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు దిన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినాన్ని పుర స్కరించుకొని బిజెపి సంస్థ గత సభ్యత్వ నమోదు





కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. బిజెపి సభ్యత్వం యొక్క ప్రాముఖ్యత భారతీయ జనతా పార్టీ దేశం కోసం చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల సత్యనారాయణ రావు రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ మేకల రాజావీరు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్ . మండల ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్ . రామకృష్ణాపూర్ బూత్ అధ్యక్షులు రవి .ధర్మారం బూత్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి.నర్సక్క పల్లె బూతు అధ్యక్షుడు శ్రీధర్.మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ పంచాయితీ సిబ్బంది స్వచ్ఛ సైనికులుగా వర్ణన కలెక్టర్ సత్య శారద

పర్వతగిరి (సెప్టెంబర్ 25 )సూర్య న్యూస్: స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సత్య శారదా మరియు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిపిఓ రామ్ రెడ్డి డి ఆర్ డి ఓ కౌసల్య దేవి ప్రత్యేక అధికారి నీరజ పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో జరుగుచున్న స్వచ్ఛతః ఈ ప్రోగ్రాంకు గురువారం రోజున విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.గ్రామంలోని పటము ద్వారా అపరిశుభ్ర ప్రదేశాలను మరియు తడి పొడి చెత్త సేకరణ విధానాలను మ్యాప్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. తదుపరి పాలనాధికారి చే మొక్కలను నాటించడం జరిగింది. గ్రామంలో ప్లాస్టిక్ నివారణకై స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసిన విషయం చూపించారు. ప్రజలను మోటివేషన్ చేయుటకై సెల్ఫీ ప్యాంటును సందర్శించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చుటకు సంతకాల సేకరణలో సంతకం చేయడం జరిగింది తదుపరి గ్రామపంచాయతీ సిబ్బందిని స్వచ్ఛ సైనికులుగా అభివర్ణిస్తూ ఘనంగా కలెక్టర్ సన్మానించారు.తదుపరి స్వచ్ఛత గురించి స్కూల్ పిల్లలచే వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. గ్రామసభలో మహిళా సంఘం సభ్యురాలు గ్రామ ప్రజలను ఉద్దేశించి స్వచ్ఛత హి సేవ ప్రోగ్రాంలో తీసుకొని చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ ఏపీవో సుశీల్ ఎంపీ ఓ పాక శ్రీనివాస్ మండల అధికారులు తదితరులు సెక్రటరీలు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్‌వో మధుసూదన్

మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రంగాపూర్, ఇస్సిపేట సబ్ సెంటర్ లను, పోషణ అభియాన్ సందర్భంగా అంగన్వాడి సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పిల్లలు బరువు, ఎత్తు వారి యొక్క వయసుకు తగ్గట్లు ఉండేటట్టు చూసుకోవాలని సరియైన పోషణ ఆహారాన్ని అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు సూచనలు చేశారు. అనంతరం మొగుళ్ల పెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (ఖీ- జిఖ) టెస్ట్ ట్యూబ్ వైద్య పరీక్షలను పెంచాలని సూచించారు.
పిహెచ్సి వైద్య అధికారుల సేవలు బేస్

**మండల కేంద్రంలో ప్రాథమిక**

వైద్యాధికారుల సేవలు బేస్ అని డిఎంఅండ్ హెచ్వో అన్నారు. ప్రతి గ్రామంతో పాటు పాఠశాల, హాస్టల్, విద్యార్థుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకే (పి ఎచ్ సి ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నదని అన్నారు. పీహెచ్సి లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆయన వెంట వైద్యాధికారిని పోరండ్ల నాగరాణి, నవత, ఏఎన్ఎంలు, ఆశ



వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సీ స్థలం ముమ్మాటికీ గ్రామానిదే

**పోలీసుల ముందస్తు అరెస్టులను నిరసిస్తూ బయ్యారంలో రాస్తారోక**

**అఖిలపక్ష నాయకుల ముందస్తు**

**అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలి**

**కబ్జాదారులకు మద్దతుగా పోలీసుల కవాతులు**

**అఖిలపక్షం తలపెట్టిన ర్యాలీని భగ్నం చేయడం దుర్మార్గం**

**గ్రామ అభివృద్ధి స్థల వ్యవహారంలో**

**ప్రభుత్వం మరియు అధికారులు ప్రజల పక్షాన ఉండాలి**




బయ్యారం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల అఖిలపక్ష పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ ఆయా పార్టీ నాయకులు మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి, ప్రజాపంథా మాస్ లైన్ నాయకులు ఉమ్మగాని సత్యం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళి నాయక్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కొత్త వినయ్ బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి స్థలమైన సీఎంసి స్థలాన్ని కొందరు స్వార్థపరులు ఏజెన్సీ చట్టాలను ఉపయోగించుకొని కబ్జా చేయాలని చూస్తున్న క్రమంలో సీఎంసీ స్థలం మండలానికి దక్కాలని శాంతియుతంగా నిరసన చెయ్యాలని అఖిలపక్ష పార్టీలు ఈరోజు పిలుపునిచారని, అందులో భాగమే నిఘువర్గాల సమాచారం మేరకు అఖిలపక్షం తలపెట్టిన ర్యాలీని భగ్నం చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం బయ్యారాన్ని చుట్టేసి ఉదయం నుండే అఖిలపక్షం నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి గార్ల, డోర్నకల్, మహబూబాబాద్ తదితర పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగినప్పుడు రోడ్డెక్కి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అంతమాత్రాన అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని, అంతే కాకుండా గ్రామాభివృద్ధి స్థలాన్ని కాజేసే ద్రోహూలకు మద్దతుగా బయ్యారంలో పోలీసు కవాతుల చేయడం, ఎన్నడూ లేని విధంగా జిల్లా నుండి వందల సంఖ్యలో పోలీసులు బయ్యారం మొత్తాన్ని చుట్టుముట్టి అరెస్టు చేయడం, మండల ప్రజలను భయాందోళన గురి చేసే విధంగా పోలీసులు వ్యవహరించడం సరైంది కాదని, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అంతే కాదు గ్రామ అభివృద్ధి స్థల వ్యవహారంలో ప్రభుత్వం మరియు అధికారులు ప్రజల పక్షాన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, మేధావులు, విద్యావంతులు, ప్రజా నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు



కమలాపూర్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య :కమలాపూర్ లోని పలు సమస్యలపై ఎంపిడిఓ గుండె బాబు కి కాంగ్రెస్ నేతలు సమస్యలను పరిష్కరించాలని బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్ర. దానంగా విద్యుత్ సబ్ఫేషన్ నుండి పెట్రోల్ బంక్ వరకు వీధి లైట్లు వెలగకపోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారు తెలిపారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని ఎప్పుడూ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో గుండె బాబు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి తప్పకుండా వీధిలైట్లు వెలిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శనిగరపు రమేష్, పుల్ల కమలాపూర్ లోని పలు సమస్యలపై ఎంపిడిఓ గుండె బాబు కి కాంగ్రెస్ నేతలు సమస్యలను పరిష్కరించాలని బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా విద్యుత్ సబ్ఫేషన్ నుండి పెట్రోల్ బంక్ వరకు వీధిలైట్లు వెలగకపోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారు తెలిపారు. స్పందించిన ఎంపీడీవో తప్పకుండా వీధిలైట్లు వెలిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ 267 బూత్ అధ్యక్షులు శనిగరపు రమేష్, 266 బూత్ ఇంచార్జ్ పుల్ల సునీల్, పుల్ల సుభాష్,ఒస్కుల వెంకటేష్, మాట్ల రాజేష్ పాల్గొన్నారు.





## వాహనాల వేలం ఆదాయం

## 3లక్ష 67వేల 84 రూపాయలు

**పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజీ**

పరకాల, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం 16 ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించగా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా అనగా 3 లక్షల 67వేల 84 రూపాయలు వచ్చినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజీ తెలిపారు. ఎక్సైజ్ కార్యాలయంలో 16 ద్విచక్ర వాహనాల విలువ ఎంవిఐ యాక్ట్ నిర్ణయించిన ధర 1లక్ష 95 వేలు కాగా వేలంలో 3లక్షల 67 వేల 84 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజీ తెలిపారు.



## రైతులు అదునాతున సాంకేతిక పరిశోధనతో కూడిన వ్యవసాయం చేయాలి

**రైతు అవగాహన సదస్సులో టిఎస్ఎం దిలీప్**



టేకుమట్ల సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : రైతులు అధునాతన సాంకేతిక పరిశోధనతో కూడిన వ్యవసాయాన్ని అవలంబించాలని బహుళ భారతీయ సంస్థ పారిజాత ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ టీఎంఎస్ దిలీప్ అన్నారు. బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో బహుళ భారతీయ సంస్థ పారిజాత ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ టిఎస్ఎం దిలీప్ ఆధ్వర్యంలో అదునాతన సాంకేతిక పరిశోదనతో రూపొందించిన ఇంప్లిసిట్ కిటకానాశిని పురుగు మందును రైతుల చేతుల మీదుగా విడుదల చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఇంప్లిసిట్ మిరప పంటలో పై ముడత,క్రింది ముడతకు గల కారణమైన తామర పురుగు, నల్లి,రబ్బరు,పురుగు,లద్దె పురుగు,నివారణకు ఇంప్లిసిట్ని విడుదల చేస్తూ రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ హెడ్ ఆర్ రాజేందర్,మార్కెటింగ్ మేనేజర్ ప్రసన్న కుమార్, శ్రావణ్,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేట్ సంస్థలకు

# అప్పగించే ఆలోచనను విరమించుకోండి

### ఏఐసీటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న

### ఏఐసీటీయు ఆధ్వర్యంలో ప్రచారం

కేసముద్రం,సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఉప్పరపల్లి, కేసముద్రం స్టేషన్ పరిధిలోని ఎర్రగడ్డ కాలనీలలో ఇంటి నిర్మాణానికి కందకాలు తీసే వర్కర్స్ తో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము తన బాధ్యతల నుంచి తప్పుకోవడానికి ప్రైవేట్ సంస్థలకు వెల్ఫేర్ బోర్డును అప్పజెప్పాలని ఆలోచనలో ఉన్నదని దాన్ని విరమించుకోవాలని, విరమించుకునే వరకు పోరాటాలు కొనసాగిస్తా మని అన్నారు.వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని ఆయన అన్నారు.కార్మిక వర్గ పోరాటాలతోనే సంక్షేమ బోర్డు ఏర్పడిందని,దీని రక్షణ కొరకు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని కంచ వెంకన్న తెలిపారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ధరావత్ రమేష్, కే పాపయ్య, జే.సాయిలు, కొమరయ్య,రూప,బి.బద్రు, బీరయ్య, ఉపేంద్ర, ఎం. వీరమ్మ,




జే.కళ్యాణి, బానోతు బుజ్జి ,రాపోలు సమ్మయ్య, రాపోలు భూలక్ష్మి, రాపోలు సంపత్, రాపోలు సరూప వెంకటయ్య,రాపోలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గొప్ప మార్గదర్శకుడు

### డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

### పరకాల లో ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

పరకాల ,సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గొప్ప మార్గదర్శకుడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు పరకాల పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్ లు పాల్గొని దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ భారతీయ జనతా పార్టీ ప్రజలలోకి వెళ్లేందుకు ఎంతో కృషి చేశారని ఆయనకు మనం ఇచ్చే గౌరవం ప్రతి ఒక్కరు బూత్ వారీగా 200 పై చిలుకు సభ్యత్వాలను నమోదు చేసి ఆయన ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. అంత్యోదయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన మార్గ దర్శకుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. ఆ మహానుభావుడి ఆశయాలను బిజెపి ప్రతి కార్యకర్త గుర్తు పెట్టుకొని సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్ ,కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య,మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజ భద్రయ్య, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు వార్డు సభ్యులు ముత్యాల దేవేందర్. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు ఆట పాటలలో కూడా రాణించాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు



పరకాల సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్: చదువుతోపాటు ఆటపాటలలో కూడా రాణించాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు ఆట పాటలలో కూడా రాణించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పీఈటీలు మండల స్థాయి లో గెలిచిన విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి జిల్లా స్థాయిలో అత్యధికంగా అవార్డులు వచ్చేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు.మండల విద్యాశాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ పోటీలలో గెలవడం ముఖ్యం కాదని పాల్గొనడం ముఖ్యమని అన్నారు.మున్సిపల్ కమిషనర్ కే నరసింహ మాట్లాడుతూ క్రీడలు దేహ దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలగి ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. అనంతరం మండల క్రీడా కార్యదర్శి సంది కవిత క్రీడాకారులను అతిథులకు పరిచయం చేశారు. కార్యక్రమంలో స్థానిక యస్.ఐ రమేష్ , నోడల్ ప్రధానోపాధ్యాయులు నామాని సాంబయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ మధు, సి.హెచ్ సురేందర్, గౌస్ పాషా ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పీడీ రజిత, పీఈటీలు శ్యామ్, కరుణ, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు



## రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే

### ఎస్ఐ టివిఆర్ సూరి

మంగపేట, సెప్టెంబర్ 25, సూర్య(మేజర్ న్యూస్): పగ, ప్రతీకారాలతో సాధించేది ఏమి ఉండదని రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే నని మంగపేట ఎస్ ఐ టివి ఆర్ సూరి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈనెల 28న ములుగులో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని వివరించారు.

## ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను డిఏలను దసరా కానుకగా విడుదల చేయాలి

### పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ

గూడూరు సెప్టెంబరు 25 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు దసరా కానుకగా విడుదల చేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ అన్నారు బుధవారం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ పిఆర్టియు గూడూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ ఊక లక్ష్మయ్య అధ్యక్షతన 2021 -2024 కి సంబంధించి సర్వసభ్య సమావేశం స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాలలో సాయంత్రం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు శ్రీ సంకా బద్రి నారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల సతీష్ రెడ్డి జిల్లా బాధ్యులు శ్రీ హల్య వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ గోపాల శ్రీధర్, శ్రీ సూరం భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు . ఈ సమావేశంలో గూడూరు మండల ప్రధాన కార్యదర్శి శ్రీ మండల వెంకటేశ్వర్లు గారు కార్యదర్శిని వేదికను సమర్పించగా కార్యవర్గం ప్రాథమిక సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించనైనది. జిల్లా అధ్యక్షులు శ్రీ సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ పీ ఆర్ టీ యు ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, హక్కులను సాధించడంలో యూనియన్ పోరాటపటమను వివరించారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ,పెండింగ్ డి. ఎ లను దసరా కానుకగా విడుదల చేయాలని, పి. ఆర్. సి నీ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్యాల సతీష్ రెడ్డి గారు మాట్లాడుతూ సమావేశానికి అధిక సంఖ్యలో హాజరైన ప్రాథమిక సభ్యులు ముఖ్యంగా మహిళా సభ్యులను చూసి



ఆనందాన్ని వ్యక్తపరిచి, హక్కులతో పాటు, బాధ్యతలపట్ల కూడా శ్రమించాలని చెప్పారు. అనంతరం పాత కార్యవర్గాన్ని రద్దు పరుస్తూ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు . ఎన్నికల అధికారులుగా శ్రీ కళ్లెం వెంకట రెడ్డి శ్రీ భూక్య రాంజీ 2024-2027కాలానికి గాను నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా శ్రీ ఎస్. రవిచంద్ర గారు, మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీ మండల వెంకటేశ్వర్లు , అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీ వాంకుడోతు గోపీనాథ్ మహిళా ఉపాధ్యక్షురాలిగా శ్రీమతి సిహెచ్. అనిత, మహిళా కార్యదర్శిగా శ్రీమతి గట్టు రజిత, కార్యదర్శులుగా గోపి, మనోహర్ ఎంపికైనారు. నూతన కార్యవర్గాన్ని మాజీ ఎం ఎన్ ఓ శ్రీ చీర బిక్షపతి ఎంఈఓ శ్రీ జె రవికుమార్ మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్ఏ ఫరూక్ , శ్రీమతి పి సుజాత ,కేజీబీవీ ఎస్.ఓ శ్రీమతి సునీత , మండలంలోని ఉపాధ్యాయులు శ్రీ చింతా బాలయ్య శ్రీ దిడ్డి అనిల్ కుమార్, శరత్ బాబు, ఎస్ శ్రీనివాస్, శ్రీమతి నీరజ, శ్రీధర్, బాల మురళీధర్, సక్రు, బి శ్రీనివాస్, నీలం రమేష్, మనుగొండ రమేష్, మనోహర్ ,లక్ష్మపతి, చంద్రమౌళి, కృష్ణమూర్తి తదితరులు నూతన కార్యవర్గాన్ని కరతాల ధ్వనులతో అభినందించారు.

